కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సంతోష్

నూతన కలెక్టర్‌ను అభినందిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జూన్ 6 : నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బదావత్ సంతోష్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బదావత్ సంతోష్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఏవో చంద్రశేఖర్, వెల్దండ తాసీల్దార్ రవికుమార్, కలెక్టర్ సీ.సీలు, వ్యక్తిగత సిబ్బంది ఖాజామైనొద్దీన్, గౌతమ్‌లు పూలబొకే అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ బదావత్ సంతోష్ క్యాంప్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ సంతోష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

మేలు రకాల విత్తనోత్పత్తి : ఏడీఆర్ మల్లారెడ్డి

బిజినేపల్లి, జూన్ 16 : మండలంలోని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కంది, జొన్న, ఆముదం, చిరుధాన్యాలు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలపై పరిశోధనలతోపాటు మేలు రకాలైన విత్తనోత్పత్తి చేపట్టినట్లు ఏడీఆర్ మల్లారెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. వరి విత్తనోత్పత్తి కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత సంవత్సరం సుమారు 800 క్వింటాళ్ల తెలంగాణ సోన, కూనారం వరి–2, కేఎన్ఎం1638 విత్తన రకాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సంవత్సరం వెయ్యి క్వింటాళ్ల విత్తనోత్పత్తి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ సోన వరి రకాన్ని సాగు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. తొందరపడి జూన్‌లో నారుపోసుకోవద్దని, తద్వారా పంటకాలం పెరిగి ఏపుగా పెరిగి మొక్క పడిపోయే అవకాశం ఉంటుందన్నారు. రైతులు జూలై మొదటి వారంలో మాత్రమే నారు పోసుకోవాలని సూచించారు. నత్రజని ఎరువులను సిఫారసు చేసిన మేరకు మాత్రమే వినియోగించాలన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

కల్వకుర్తి/వెల్దండ, జూన్ 16 : కల్వకుర్తి పట్టణానికి చెందిన అబ్దుల్‌గఫార్‌కు ఆదివారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పుట్టుకతో మూగ, చెవుడైన గఫార్ ఈ మధ్య అనారోగ్యానికి గురయ్యాడు. పేగుకు ఆపరేషన్ చేయించుకున్న గఫార్ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందించారు. అదేవిధంగా వెల్దండ మండలం తిమ్మినోనిపల్లిలో సిరిగిరి కిష్టప్ప అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు రాజు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

విచ్చల విడిగా గంజాయి వినియోగం

బిజినేపల్లి, జూన్ 16: మండలంలోని గుడ్లనర్వలో విచ్చలవిడిగా గంజాయి వాడకం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇందుకు సంబంధించి గత రెండు రోజుల కిందటే ఇద్దరు యువకులు సిగరెట్ల ద్వారా గంజాయిని సేవిస్తున్నారని స్థానిక పోలీసులు గుర్తించి పట్టుకున్నట్లు తెలుస్తున్నది. వీరిని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు సీఐ కనకయ్య వెల్లడించారు. మండలంలోని ఈ ఒక్క గ్రామంలోనే కాకుండా మండలంలోని పాలెం, బిజినేపల్లి, ఖానాపూర్, కారుకొండ గ్రామాల్లోనూ యువకులు గంజాయికి అలవాటు పడ్డారని, ఇప్పటికే చాలా మంది యువత వాడుతున్నారని తెలుస్తోంది. ప్రధానంగా గ్రామాల్లోని పొలాలు, పాడుబడిన భవనాలు, నిర్మాణుష్యమైన ప్రాంతాలను ఎంచుకొని యువత ఒక్కచోటికి చేరుకొని గంజాయిని సేవిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సేవించి క్రమంలో యువత వికృత చేష్టలకు పాల్పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంలో పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి గంజాయి విక్రయదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS06EA-1444	SWIFT DZIRE ZDI DIESEL 5 SEATER	2014

పై వాహనం తేది : 18-06-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR
ARB CLAIM PETN NO: 98 OF 2023

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., Kalwakurthy Branch, a company registered under the Companies Act. 1956, having its Branch Office at 1-67, Mahaboobnagar X Road, Kalwakurthy, Nagarkurnool District., Telangana State-509324., rep by its Authorised Signatory Sri. Gopala Krishna Kasaram. **... DISPUTANT**
KLT-01P-14

VERSUS

1. Balraj Tirumani, S/o. Venkataiah, aged 35 years, R/o. H.No. 3-147, Urkondapeta Village, Midjil Mandal, Mahaboobnagar District-509320.
2. Krishnaiah Tirumani, S/o. Venkataiah, aged 27 years, R/o. H.No. 2-127, Urkondapeta Village, Midjil Mandal, Mahaboobnagar District-509320., Occ: Tax Asst, Emp No. C-7282, O/o. Incom Tax Officer, Head Qtrs, Wel, Pr. CCIT., Telangana, 10th Floor, D-Block, Incom Tax Towers, AC Gaurds, Hyderabad.
3. Bhaskar Chukkapuram, S/o. Anjaiah Goud, aged 32 years, R/o. H.No. 2-105, Urkondapeta Village, Midjil Mandal, Mahaboobnagar District-509320., Occ: AR Police Constable, ARPC No. 362, O/o. SP Office Nagarkurnool District.
5. Mohammed Mansoor, S/o. Md. Mainuddin, aged 36 years, R/o. H.No. 2-71, Urkondapeta Village, Midjil Mandal, Mahaboobnagar District-509320., Occ: Police Constable, PC No. 2259, O/o. Police Station, Thimmajipet, Nagarkurnool District. **... OPPONENTS**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 4,10,200-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator Mahaboobnagar District. H.NO. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar at: District Registratlon Office.. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/- **VADYALA SRINIVAS REDDY**, Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR
ARB CLAIM PETN NO: 57 OF 2022

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., Kalwakurthy Branch, a company registered under the Companies Act. 1956, having its Branch Office at 1-67, Mahaboobnagar X Road, Kalwakurthy, Nagar kurnool District., Telangana State-509324., rep by its Authorised Signatory Sri. K. Yugendar. **..DISPUTANT**
KLT-01P/07

VERSUS

1. Ulpara Venkateshwarlu, S/o. U. Jangaiah, aged 30 years, R/o. H.No. 1-102, Molgara Village, Uppununthala Mandal, Nagarkurnool District-509376., Occ: Business, Photo Studio., at Uppununthala Village And Mandal, Nagarkurnool District-509376.
2. M. Parusha Ramulu, S/o. M. Sailu, aged 40 years, R/o. H.No. 1-146, Gouthampalle Village, Telkapally Mandal, Nagarkurnool District-509385., Occ: School Asst Teacher, Emp No. 1750691, O/o. ZPHS Lingala Village & Mandal, Nagarkurnool District-509401.
3. Murali Krishna Kovuru, S/o. Vamshavardhan Rao, aged 36 years, R/o. H.No. 2-7/1, Venkatapur, Palem, Bijinapally, Mahaboobnagar District-509215., Occ: SGT Teacher, Emp Code: 1748769, O/o. MPUPS, Salkarpert, Bijinapally Mandal, Mahaboobnagar, District-509203.
4. Chukka Shekhar, S/o. Pullaiah, aged 33 years, R/o. Salkarpet, Thudukurthy, Bijinapally Mandal, Mahaboobnagar District-509203., Occ: SGT Teacher, Emp Code: 1759335, O/o. MPPS, Vasanthapur, Palem Mandal, Mahaboobnagar District-509203.
5. Ulpara Kavitha, W/o. Ulpara Venkateshwarlu, R/o. H.No. 1-102, Molgara Village, Uppununthala Mandal, Nagarkurnool District-509376.
4. Ulpara Balamma, W/o. Jangaiah, R/o. H.No. 1-102, Molgara Village, Uppununthala Mandal, Nagarkurnool District-509376. **...OPPONENTS**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 6,63,172-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator, Mahaboobnagar District, H.No, 7-5-108/2/A Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/- **VADYALA SRINIVAS REDDY**, Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERABAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం
★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

CHANGE OF NAME
★ I, **MOHMMED NAZHARI** W/o : **MOHMMED MUNEER AHAMED,** R/o: 2-199, Anampally Street, Makthal, Narayanpet – 509208, Changed My Name as **MAZHARI BEGUM.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

శిథిలావస్థలో గ్రంథాలయం

- లైబ్రేరియన్‌ను నియమించని అధికారులు
- అటెండర్‌తోనే నెట్టుకొస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న పాఠకులు
- పట్టించుకోని పాలకులు

కోడేరులో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనం

కోడేరు, జూన్ 16 : ప్రతి ఒక్కరికీ విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయం ఇప్పుడు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నది. పాలకులు మారుతున్నా గ్రంథాలయ తలరాత మాత్రం మారడం లేదు. దీంతో పాఠకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోడేరు మండల కేంద్రంలో గ్రంథాలయం కోసం 40 ఏండ్ల కింద భవనాన్ని నిర్మించారు. ఆ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా భవనం పైకప్పు నుంచి నీళ్లు కారడంతోపాటు పెచ్చులూడుతుండడంతో గ్రంథాలయంలోని పుస్తకాలు, దినపత్రికలు తడిసి ముద్దవుతున్నాయని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనానికి మరమ్మతులు నిర్వహించాలని పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ భవనంలో ఒకటే గది ఉండటంతో పుస్తకాలు, పత్రికలు పెట్టడానికి కూడా అసౌకర్యంగా ఉందని రూ.లక్షల విలువ చేసే పుస్తకాలు ఉన్నా సౌకర్యంగా లేకపోవడంతో గ్రంథాలయానికి పాఠకులు రావటం రోజురోజుకూ తగ్గిపోతున్నారు.

ఇబ్బందుల్లో పాఠకులు..

గ్రంథాలయానికి వందల సంఖ్యలో సభ్యత్వం ఉన్నది. దినపత్రికలు వివిధ రకాల పుస్తకాలు చదివేందుకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పాఠకులు వస్తుంటారు. ఒకే గది ఉండటంతో పాఠకులు కనీసం కూర్చోవడానికి కూడా స్థలం లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. సంచుల్లో పెట్టిన వివిధ రకాల పుస్తకాలు, దినపత్రికలు చెదలు పట్టి పాడైపోతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త భవనం నిర్మిస్తే పాఠకులకు ఇబ్బందులు తొలిగే అవకాశం ఉన్నది.

అటెండర్ దిక్కు..

కొన్నేళ్లుగా గ్రంథ పాలకుడు (లైబ్రేరియన్) లేకపోవడంతో అటెండర్‌తోనే కాలం వెళ్లదీస్తున్నారు. గత 30 ఏళ్లగా విధులు నిర్వహిస్తున్నా అటెండర్‌ను ప్రభుత్వం నేటికీ పర్మినెంట్ చేయలేదు. అయినా అతనే ప్రతినిత్యం గ్రంథాలయాన్ని తెరిచి పుస్తకాలు, దినపత్రికలు పాఠకుల కోసం సిద్ధంగా ఉంచుతున్నాడు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు లేక పోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 40 ఏళ్ల నాటి పురాతన పుస్తకాలు, నవలలు ఉన్నప్పటికీ ఎవరికి ఉపయోగం లేకుండా పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రంథాలయానికి కొత్త భవనం నిర్మించడంతోపాటు వివిధ పోటీ పరీక్షలకు సైతం మెటీరియల్, ఆన్‌లైన్ సౌకర్యంతో కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని పాఠకులు కోరుతున్నారు.

కొనసాగుతున్న రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

- గరుడ ముద్ద ప్రసాదం కోసం పోటెత్తిన భక్తులు
- నేడు స్వామివారి కల్యాణం

ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం నిర్వహిస్తున్న నిర్వాహకులు

నాగర్‌కర్నూల్, జూన్ 16 : నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామంలో వెలిసిన రంగనాయకస్వామి ఆలయంలో రెండురోజుల కిందట ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో మహా విష్ణువునకు అత్యంత ప్రీతి పాత్రుడైన గరుత్మంతుడి పటానికి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల ప్రారంభానికి సంకేతంగా ధ్వజారోహణం, సకల దేవతలను ఆహ్వానించే దేవతాహ్వానం, బేరిపూజ తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా గరుత్మంతునికి నైవేద్యంగా పెట్టిన గరుడ ముద్ద అనే ప్రసాదాన్ని సంతానం కోరుకునే దంపతులకు అందజేశారు. గరుడముద్ద కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సాయంత్రం స్వామివారి పల్లకీసేవ, తీర్థప్రసాదగోష్ఠి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు స్వామివారి కల్యాణం

రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి తిరుకల్యాణం సోమవారం ఉదయం 11గంటల నుంచి నిర్వహించనున్నారు. కల్యాణోత్సవం కోసం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానుండడంతో విశేష ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారని వారు తెలిపారు. సోమవారం సాయంత్రం స్వామివారి రథోత్సవం కూడా నిర్వహించనున్నారు. సుమారు 25 అడుగుల ఎత్తైన భారీ రథంపై స్వామివారిని మాడవీధుల్లో ఊరేగించనున్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 16 : జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని భక్త లక్ష్మీ నర్సింహస్వామి ఆరవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కనుల పండువగా నిర్వహించారు. సోమవారం స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త విజయలక్ష్మి స్వామి తెలిపారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

కఠినంగా శిక్షించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పెంట్లవెల్లి, జూన్ 16 : అభం, శుభం తెలియని ఆరేండ్ల చిన్నారి సహస్రను అత్యాచారం చేసి హత్యచేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని ఐద్వా, సీఐటీయూ, కేవీపీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఆది లక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ సమీపంలోని కాట్నాపల్లి రైస్‌మిల్ వద్ద ఆరేండ్ల చిన్నారి సహస్రను అతి కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా చిన్నారి కుటుంబ సభ్యులకు రూ.20లక్షల ఆర్థిక సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘం మండలాధ్యక్షురాలు గుండమ్మ, శాలమ్మ, సరోజ, నాయకులు తిమ్మస్వామి, గోవిందు, చిట్టెమ్మ, అమ్ములమ్మ, రాజు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

మైసమ్మ దేవతను దర్శించుకున్న భక్తులు

మైసమ్మ దేవతను దర్శించుకుంటున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, జూన్ 16 : మండల పరిధిలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవతను ఆదివారం భక్తులు పెద్ద సంఖ్య లో తరలివచ్చి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మృగశిర కార్తె ప్రారంభం కావడంతో రైతులు భక్తులు భారీగా తరలివచ్చారు. ఇటీవల రైతులు తమ వ్యవసాయపొలాల్లో విత్తనాలు వేసుకోవడంతో ఈ ఆదివారం మైసమ్మ దేవతకు భక్తుల రద్దీ పెరిగింది. అధిక సంఖ్యలో రావడంతో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారు. మైసమ్మ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. దర్శనం వద్ద రద్దీ పెరగడంతో మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులందరూ గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. దీంతో ఈఆదివారం ఆలయానికి ఆదాయం పెరిగినట్లు సిబ్బంది తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 16 : పట్టణంలోని శ్రీవాణి విద్యాలయానికి చెందిన 1998–99 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. అనంతరం వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి కరస్పాండెంట్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం మీరు గొప్పగొప్ప స్థానాల్లో ఉండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 50 మంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన 1998–99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు

జీహెచ్ఎంకు అభినందనలు

రాంలాల్ ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అచ్చంపేటరూరల్, జూన్16 : మండలంలోని శివారుతండాకు చెందిన ఇస్తావత్‌రాంసింగ్ జీహెచ్ఎంగా పదోన్నతి పొందారు. బల్మూర్ జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాంసింగ్ జీహెచ్ ఎంగా పదోన్నతి పొంది బల్మూరు మండలం గోదల్ ఉన్నత పాఠశాలకు బదిలీ అ య్యారు. దీంతో తండా వాసులు, తోటి ఉపాధ్యాయులు ఆయనను కలిసి అభినందించారు. రాంసింగ్‌ను అభినందించిన వారిలో లోక్యా, జానకీరాం, సేవ్యా, రాంలాల్, లోకిరాం, కిషన్, లక్ష్మణ్, హనుమంతు, రాజేశ్వర్, రవికుమార్, శ్రీకాంత్, శంకర్ తదితరులు ఉన్నారు.

ఐనోల్ జీహెచ్ఎంగా బాలస్వామి

అచ్చంపేటరూరల్, జూన్16 : మండలంలోని ఐనోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎంగా బాలస్వామి నియమితులైనట్లు ఎంఈవో రామారావు తెలిపారు. బాలస్వామి తెల్కపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ జీహెచ్ఎంగా పదోన్నతి పొంది బదిలీపై ఐనోలుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నాలుగు పాఠశాలలకు జీహెచ్ ఎంలు బదిలీపై మండలానికి వచ్చినట్లు ఎంఈవో వెల్లడించారు.

బక్రీద్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 16 : జిల్లా కేంద్రంలో బక్రీద్ కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు వద్ద గల ఈద్గా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈద్గాకు కలర్స్‌తో పాటు పెండల్స్ ఏర్పాటు చేశారు. వర్షం వస్తే ఇబ్బందులు కలుగకుండా చిప్స్‌తో కూడిన డస్ట్‌ను నేలపై పరిచారు. ఉదయం 9గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ఈద్ ఉల్ అజహ ప్రత్యేక నమాజ్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఒక వేళ వర్షం వచ్చినప్పటికీ ఈద్గాలు అనువుగా లేకపోతే ఆయా గ్రామాలు, పట్టణాల్లోని మసీదుల్లో నమాజ్ చదవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

బల్మూరులో..

బల్మూరు, జూన్ 16 : బక్రీద్ వేడుకలకు ఈద్గాలను ముస్తాబు చేశారు. మండలంలోని గోదల్, కొండనాగుల, బల్మూరు, తుమ్మెన్‌పేట, పోలిశెట్టిపల్లి , గట్టుతుమ్మెన్, తదితర గ్రామాల్లో ఆదివారం మసీదులు, ఈద్గాలను అలంకరించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ అధికారులు, సిబ్బంది ఈద్గాల వద్ద తాగునీరు తోపాటు టెంట్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి

కోడేరు, జూన్ 16 : మండలంలోని ఎత్తం గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు దొరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఎత్తం గ్రామంలోని దొరస్వామి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు ఉన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, జూన్ 16 : ఆత్మరక్షణ కోసం కరాటే ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం కొత్రలో 45 రోజులుగా మాస్టర్ కుమార్ పర్యవేక్షణలో ఉచితంగా శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అనంతరం బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కొత్ర సేవా సమితి అధ్యక్షుడు రవీందర్‌రావు, నాగరాజు గౌడ్, ఆంజనేయులు, శివరాణి, వెంకటయ్య, సతీశ్ ఉన్నారు.

ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘం నాయకులు కుమార్ మాదిగ

కొల్లాపూర్, జూన్ 16: ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకుడు కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నార్లాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కొల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇసుకాసురులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఇసుకడంప్‌లపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే అడ్డుకుంటాం

కొల్లాపూర్, జూన్ 16: ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యస్తకాలను విక్రయిస్తే అడ్డుకుంటామని బీఆర్ఎస్వీ నాయకుడు శేఖర్ తెలిపారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను ప్రైవేట్ పాఠశాల ల్లో స్టాల్స్ పెట్టి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాల లు వెంటనే పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్స్‌ను విక్రయించడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నుంచి ఎవరైన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తే ఆ పాఠశాలల ముం దు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

చారకొండ, జూన్ 16: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోనున్